ISLAMIC PROPAGATION
OFFICE IN RABWAH
P.O. BOX 29465 ARRIYADH 11457
TEL: 014454900 - FAX: 014970126

المكتب التعاوني للدعوة
وتوعية الجاليات بالربوة
ص.ب ٢٩٤٦٥ الرياض ١١٤٥٧
هاتف ٠١٤٤٥٤٩٠٠ - فاكس ٠١٤٩٧٠١٢٦

# (أَلـتّـوْحَـيْـد- 0)

# అత్తౌహీద్ -1

# At-Touheed - 1

**Translated by**
**Shaik Abdur Rab**

**Verified by**
**Divya Quran Educational Foundation, Hyderabad.** www.teluguquran.com
Any Corrections, Comments or Suggestions, kindly send to **www.islamhouse.com** **or teluguwebmaster@gmail.com**

**Name : ____________________________ Contact No______________ Roll No: _______ Course:___**

పాఠ్యక్రమం

| వారం | విషయం | సమయం |
|---|---|---|
| ١ | లా ఇలాహ ఇల్లల్లాహ్ لا إله إلا الله యొక్క అర్థం - 1 | ٤٥ నిమిషాలు |
| ٢ | లా ఇలాహ ఇల్లల్లాహ్ لا إله إلا الله యొక్క అర్థం - 2 | ٤٥ నిమిషాలు |
| ٣ | ముహమ్మదుర్రసూలుల్లాహ్ ﷺ محمد رسول الله యొక్క అర్థం - 1 | ٤٥ నిమిషాలు |
| ٤ | ముహమ్మదుర్రసూలుల్లాహ్ ﷺ محمد رسول الله యొక్క అర్థం - 2 | ٤٥ నిమిషాలు |
| ٥ | తౌహీద్ వివరణ - తౌహీద్ రుబూబియహ్ - (١) | ٤٥ నిమిషాలు |
| ٦ | తౌహీద్ వివరణ - తౌహీద్ రుబూబియహ్ - (٢) | ٤٥ నిమిషాలు |
| ٧ | తౌహీద్ ఉలూహియహ్ | ٤٥ నిమిషాలు |
| ٨ | మాధ్యమిక (మిడ్ టర్మ్) పరీక్షలు | ٤٥ నిమిషాలు |
| ٩ | ఆరాధనలు | ٤٥ నిమిషాలు |
| ١٠ | షిర్క్ (బహు దైవారాధన) & గులూ (హద్దు మీరటం) ఎలా ప్రారంభమయింది? | ٤٥ నిమిషాలు |
| ١١ | తౌహీద్ అస్మా విసిఫాత్ - (١) | ٤٥ నిమిషాలు |
| ١٢ | తౌహీద్ అస్మా విసిఫాత్ - (٢) | ٤٥ నిమిషాలు |
| ١٣ | ఇస్లాం పరిధి నుంచి బహిష్కరింపజేసే కార్యములు (١) | ٤٥ నిమిషాలు |
| ١٤ | ఇస్లాం పరిధి నుంచి బహిష్కరింపజేసే కార్యములు (٢) | ٤٥ నిమిషాలు |
| ١٥ | పునర్విచారణ - రివ్యూ | ٤٥ నిమిషాలు |

ఇస్లాం ధర్మం నేర్చుకోవటానికి చేసిన 4 నెలల ఈ ప్రయత్నంలో, నేను ఎంతవరకు సఫలీకృతమయ్యాను ...................... ?

| తేదీ | పరీక్ష / హెూంవర్క్ - మొత్తం మార్కులు | పొందిన మార్కులు |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

## అనంత కరుణామయుడూ, అపారకృపాశీలుడూ అయిన అల్లాహ్ పేరుతో

# 1.0 "లా ఇలాహ ఇల్లల్లాహ్" యొక్క నిబంధనలు

లా = లేరు, ఇలాహ = ఆరాధ్యులు (ఎవ్వరూ), ఇల్లల్లాహ్ = ఒక్క ఆరాధ్యుడు (అల్లాహ్) తప్ప. లా ఇలాహ ఇల్లల్లాహ్ అంటే ఆరాధ్యులు (ఎవరూ) లేరు ఒక్క ఆరాధ్యుడు (అల్లాహ్) తప్ప.

లా ఇలాహ ఇల్లల్లాహ్ స్వర్గమునకు తాళం చెవి లాంటిది. ప్రతి తాళం చెవికి దంతాలు ఉంటాయి. ఏ తాళం చెవికి దంతాలు ఉంటాయో, ఆ తాళం చెవి మాత్రమే తాళం విప్పగలదు. దంతాలు లేని తాళం చెవి, ఏ తాళాన్నీ విప్పలేదు. అదే విధంగా ఈ క్రింద తెలిపిన షరతులు లాఇలాహ ఇల్లల్లాహ్ యొక్క దంతముల (లా ఇలాహ ఇల్లల్లాహ్ ను విశ్వసించుటకు) లాంటివి.

1.1) **లా ఇలాహ ఇల్లల్లాహ్ అర్థం తెలుసుకొనుట**. :- అల్లాహ్ తప్ప వేరే ఇతర దేవుళ్ళెవ్వరూ లేరని, ఆయన ఒక్కడే సకల ఆరాధనలకు అర్హుడని హృదయపూర్వకముగా అర్థం చేసుకొని నమ్మటం.

﴿فَاعْلَمْ أَنَّهُ لا إِلَهَ إِلاّ اللَّهُ وَاسْتَغْفِرْ لِذَنبِكَ وَلِلْمُؤْمِنِينَ وَالْـمُؤْمِنَاتِ وَاللَّهُ يَعْلَمُ مُتَقَلَّبَكُمْ وَمَثْوَاكُمْ﴾ [محمد:١٩]

**దివ్యఖుర్ఆన్, ముహమ్మద్ 47:19** :- "మీరు నిశ్చయంగా తెలుసుకోండి, అల్లాహ్ తప్ప ఆరాధనలకు అర్హులు వెరెవ్వరూ లేరు"

**وقال رسول الله ﷺ : (من مات وهو يعلم أنه لا إله إلا الله دخل الجنة) رواه مسلم**

**ముస్లిం హదీథ్ గ్రంథం**:- ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా ఉద్బోధించారు. "ఎవరైతే అల్లాహ్ తప్ప ఆరాధనలకు అర్హులు వేరెవ్వరూ లేరని గ్రహించి మరణించిన ఎడల అతను స్వర్గమున ప్రవేశించును."

1.2) **లా ఇలాహ ఇల్లల్లాహ్ యే తథ్యమని, ఎలాంటి సంకోచము లేకుండా నమ్ముట**:- సకలరాశి సృష్టికర్త అయిన ఒకే ఒక అల్లాహ్ మాత్రమే ఆరాధనకు అర్హుడని మనస్ఫూర్తిగా నమ్ముట.

قال الله تعالى:﴿إِنَّمَا الْـمُؤْمِنُونَ الَّذِينَ آمَنُوا بِاللَّهِ وَرَسُولِهِ ثُمَّ لَـمْ يَرْتَابُوا وَجَاهَدُوا بِأَمْوَالِـهِمْ وَأَنفُسِهِمْ فِي سَبِيلِ اللَّهِ أُوْلَئِكَ هُمُ الصَّادِقُونَ﴾ [الحجرات:١٥]

**దివ్యఖుర్ఆన్, హుజురాత్ 49:15** :- అల్లాహ్ ఇలా సంబోధించెను "అల్లాహ్ పై మరియు ప్రవక్త పై ఏ విధమైన సంకోచం (అనుమానం) లేకుండా హృదయపూర్వకంగా నమ్మిన వారే నిజమైన విశ్వాసులు."

**قال رسول الله ﷺ : (أشهد أن لا إله إلا الله ، وأني رسول الله لا يلقى الله بهما عبد غير شاك ، فيحجب عن الجنة ) رواه مسلم**

**ముస్లిం హదీథ్ గ్రంథం** :- ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా ఉద్బోధించారు," నిశ్చయంగా ఎవ్వరూ ఆరాధనలకు అర్హులు లేరు, కాని కేవలం అల్లాహ్ మాత్రమే ఆరాధనలకు అర్హుడు, మరియు నిశ్చయంగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ అల్లాహ్ యొక్క ప్రవక్త ' అని ఎవరైతే ఏ విధమైన అనుమానం లేకుండా నమ్మి, సాక్ష్యమిచ్చి, అల్లాహ్‌తో కలియునో వారు స్వర్గమున ప్రవేశించుటలో ఆపబడరు."

## 1.3) మనస్పూర్తిగా నమ్మి, సాక్ష్యమిచ్చి లా ఇలాహ ఇల్లల్లాహ్ నిబంధనలను స్వీకరించుట:-

قال الله تعالى: ﴿إِنَّـهُمْ كَانُوا إِذَا قِيلَ لَـهُمْ لا إِلَهَ إِلا اللَّهُ يَسْتَكْبِرُونَ﴾ [الصافات:٣٥-٣٦]

**దివ్యఖుర్ఆన్, అస్సాఫ్ఫాత్ 37:35 - 36:-** అల్లాహ్ ఇలా సంబోధించెను వారు (అపరాధులు) ఎలాంటి వారంటే, "అల్లాహ్ తప్ప మరొక సత్యమైన ఆరాధ్యుడు లేడు"అని చెప్పినప్పుడు, వారు అహంకారంతో, "మేము ఒక పిచ్చికవి కోసం మా దేవుళ్ళను వదులుకోవాలా?" అని అనేవారు.

## 1.4) లా ఇలాహ ఇల్లల్లాహ్ కలిమా ఆజ్ఞలను శిరసావహించుట:-

قال الله تعالى:﴿وَأَنِيبُوا إِلَى رَبِّكُمْ وَأَسْلِمُوا لَهُ مِن قَبْلِ أَن يَأْتِيَكُمُ الْعَذَابُ ثُمَّ لا تُنصَرُونَ﴾ [الزمر:٥٤]

**దివ్యఖుర్ఆన్, అజ్జుమర్ 39:54**:- అల్లాహ్ ఇలా సంబోధించెను, "మీరంతా మీ అల్లాహ్ (ప్రభువు) వైపుకు మరలండి మరియు ఆయన ఆజ్ఞలను శిరసావహిస్తుండండి."

## 1.5) లా ఇలాహ ఇల్లల్లాహ్‌ను నిజంగా మరియు పటిష్టంగా స్వీకరించుట (విశ్వసించుట) :-

قال الله تعالى:﴿ أَحَسِبَ النَّاسُ أَن يُتْرَكُوا أَن يَقُولُوا آمَنَّا وَهُمْ لا يُفْتَنُونَ * وَلَقَدْ فَتَنَّا الَّذِينَ مِن قَبْلِهِمْ فَلَيَعْلَمَنَّ اللَّهُ الَّذِينَ صَدَقُوا وَلَيَعْلَمَنَّ الْكَاذِبِينَ﴾ [العنكبوت:٢-٣]

అల్ అంకబూత్ 29 : 2 - 3:- అల్లాహ్ ఇలా సంబోధించెను " కేవలం మేము విశ్వసించాము అన్నంత మాత్రాన, వారిని పరీక్షించక వదిలి వేయబడుతుందని భావిస్తున్నారా? వాస్తవంగా మేము వారి పూర్వీకుల్ని పరీక్షించాము, నిశ్చయంగా అల్లాహ్ సత్యపరులను, అసత్యపరులను తెలుసుకొనును."

**قال رسول الله ﷺ:ما من أحد يشهد أن لا إله إلا الله ، وأن محمداً عبده ورسوله صدقاً من قلبه إلا حرمه الله على النار - متفق عليه**

**బుఖారి మరియు ముస్లిం హదీథ్ గ్రంథాలు** :- ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధంగా ఉద్బోధించారు," మానవుడు హృదయపూర్వకంగా ' అల్లాహ్ తప్ప ఎవ్వరూ ఆరాధనకు అర్హులు లేరని, మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క దాసుడు, మరియు ప్రవక్త' అని సాక్ష్యమిచ్చిన ఎడల అల్లాహ్ నరకాన్ని అతని పై నిషేధించెను."

## 1.6) ఏకాగ్రత తో (sincere devotion) తో అల్లాహ్‌ను ఆరాధించుట:-

﴿وَمَا أُمِرُوا إلا لِيَعْبُدُوا اللَّهَ مُخْلِصِينَ لَهُ الدِّينَ حُنَفَاء وَيُقِيمُوا الصَّلاةَ وَيُؤْتُوا الزَّكَاةَ وَذَلِكَ دِينُ الْقَيِّمَةِ﴾ البينة:٥

అల్‌బయ్యిన 98:5 అల్లాహ్ ఇలా తెలిపెను "వారికి అల్లాహ్‌ని ఏకాగ్రతతో ఆరాధించమని మాత్రమే ఆదేశించెను"

**قال رسول الله ﷺ: ( أسعد الناس بشفاعتي من قال لا إله إلا الله خالصاً من قلبه،أو نفسه) رواه البخاري**

**బుఖారి హదీథ్ గ్రంథం**: ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఈ విధంగా ఉద్బోధించారు,"ప్రజలారా! నా సిఫారసుకు వారు మాత్రమే అర్హులు, ఎవరైతే ఏకాగ్రతతో హృదయపూర్వకంగా లాఇలాహ ఇల్లల్లాహ్ చదివారో."

**قال رسول الله ﷺ : (إن الله حرم على النار من قال : لا إله إلا الله يبتغي بذلك وجه الله عز وجل) رواه مسلم .**

**ముస్లిం హదీథ్ గ్రంథం** : ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా ఉద్బోధించారు, "ఎవరైతే అల్లాహ్‌ను నమ్మి, అల్లాహ్ యొక్క స్వీకరణ కోసం లాఇలాహ ఇల్లల్లాహ్ పలికారో వారిపై అల్లాహ్ నరకాగ్నిని నిషేధించెను."

## 1.7) ప్రేమభిమానాలతో సకలరాశి సృష్టికర్తైన అల్లాహ్ ఒక్కడే ఆరాధనకు అర్హుడు అని నమ్మటం:-

قال الله تعالى:﴿وَمِنَ النَّاسِ مَن يَتَّخِذُ مِن دُونِ اللّهِ أَندَاداً يُحِبُّونَهُمْ كَحُبِّ اللّهِ وَالَّذِينَ آمَنُواْ أَشَدُّ حُبًّا لِّلّهِ وَلَوْ يَرَى الَّذِينَ ظَلَمُواْ إِذْ يَرَوْنَ الْعَذَابَ أَنَّ الْقُوَّةَ لِلّهِ جَمِيعاً وَأَنَّ اللّهَ شَدِيدُ الْعَذَابِ﴾ [البقرة:١٦٥]

**అల్ బఖర 2:165** :- అల్లాహ్ ఈ విధంగా సంబోధించెను,"కాని కొందరు అల్లాహ్‌కు సాటి కల్పించి, వారితో అల్లాహ్‌ను ప్రేమించవలసినట్లుగా ప్రేమిస్తారు,కాని విశ్వాసులు అల్లాహ్ పట్ల పటిష్టమైన ప్రేమ కలిగి ఉంటారు"

**قال رسول الله ﷺ: ( ثلاث من كن فيه وجد حلاوة الإيمان : أن يكون الله ورسوله أحب إليه من ما سواهما ، وأن يحب المرء لا يحبه إلا لله ، وأن يكره أن يعود في الكفر بعد إذ أنقذه الله منه ، كما يكره أن يقذف في النار) متفق عليه.**

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉద్బోధించారు, "ఎవరైతే ఈ మూడు గుణములు కలిగి ఉంటారో, వారు విశ్వాసపు మాధుర్యాన్ని పొందుతారు."

**అ**> అల్లాహ్ మరియు ప్రవక్త ను అన్నింటి కంటే (తన ప్రాణం కంటే) ఎక్కువగా ప్రేమించుట (అభిమానించుట).

**ఆ**> ఎవ్వరితో అయిన స్నేహం (ప్రేమ) చేయాలనుకుంటే, కేవలం ఒక్క అల్లాహ్ కొరకే చేయుట.

**ఇ**> అల్లాహ్ అవిశ్వాసి నుండి విశ్వాసిగా చేసినప్పుడు, మరల అవిశ్వాసి అగుటను నరకంలో పడినట్లు అసహ్యించుకొనుట.

## 1.8) అన్ని కల్పిత ఆరాధనలను అసహ్యించుకుంటూ అల్లాహ్‌నే వేడుకొనుట :-

قال الله تعالى:﴿لاَ إِكْرَاهَ فِي الدِّينِ قَد تَّبَيَّنَ الرُّشْدُ مِنَ الْغَيِّ فَمَنْ يَكْفُرْ بِالطَّاغُوتِ وَيُؤْمِن بِاللّهِ فَقَدِ اسْتَمْسَكَ بِالْعُرْوَةِ الْوُثْقَىَ لاَ انفِصَامَ لَهَا وَاللّهُ سَمِيعٌ عَلِيمٌ﴾ [البقرة:٢٥٦]

అల్ బఖర 2:256 :- "(ఇస్లాం) ధర్మం విషయంలో ఎటువంటి ఒత్తిడి లేదు. సత్య, అసత్యాలు (సన్మార్గం నుండి దుర్మార్గం) బహిర్గతమైనవి ఎవరైతే బహు దైవారాధనని తిరస్కరించి (విడనాడి) అల్లాహ్‌ని విశ్వసించారో వారు అతి బలిష్ఠమైన, మరియు సుస్థిరమైన ఆశ్రయం పొందెను, అల్లాహ్ అన్నీ వినువాడు, తెలిసినవాడు."

**قال رسول الله ﷺ: (ومن قال لا إله إلا الله ، وكفر بما يعبد من دون الله حرم ماله ودمه) رواه مسلم**

**ముస్లిం హదీథ్ గ్రంథం:**- ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా ఉద్బోధించారు,"ఎవరైతే బహుదైవారాధనను తిరస్కరించి, విడనాడి, సకలరాశి సృష్టికర్తైన అల్లాహ్‌నే నమ్మి, సాక్షమిచ్చారో, వారి ప్రాణ సంపదలు సురక్షిత పరచబడినవి."

## 2.0 ముహమ్మదుర్రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క షరతులు:

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ పంపినట్లు మరియు ఆయన తెలుపునది స్వీకరించి, విశ్వసించాలి. మరియు ఆయన ఆదేశాన్ని శిరసావహించి, అమలు చేయాలి మరియు ఆయన నిషిద్ధించిన దానిని అంగీకరించి వాటి నుండి దూరం గా ఉండి మరియు ప్రార్థనలను ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చూపిన పద్ధతిలో తూ. చ. తప్పకుండా చేయాలి మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం జగత్ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం మరియు చివరి సందేశపరుడు అని నమ్మాలి.

అ) ఆయన పలుకులను గౌరవించి, ఆయన జీవిత విధానాన్ని తప్పక అనుసరించాలి.

ఆ) ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం సకల లోకములకు శుభ సందేశము ఇచ్చు వానిగా, రాబోవు అతి భయంకర శిక్ష నుండి హెచ్చరించు వానిగా మరియు అల్లాహ్ వైపునకు పిలుచువానిగా ఆశాదీపము చేసి అల్లాహ్ పంపినట్లు ఆయనను మనస్ఫూర్తిగా విశ్వసించి, అనుసరించుటయే అల్లాహ్ ఆజ్ఞను పాటించుట.

### విధులు :

### 2.1) సాక్షమిచ్చుట :-

**అన్నజం 53:3** :- " మరియు ఆయన తమంతట తాను ఏమీ పలకరు" ٣ ﴿ وَمَا يَنطِقُ عَنِ الْـهَوَى﴾النجم

### 2.2) అనుసరించుట: -

﴿ قُلْ إِن كُنتُمْ تُـحِبُّونَ اللّهَ فَاتَّبِعُونِـي يُـحْبِبْكُمُ اللّهُ وَيَغْفِرْ لَكُمْ ذُنُوبَكُمْ وَاللّهُ غَفُورٌ رَّحِيمٌ﴾ [آل عمران:٣١]

అ) **ఆలె ఇమ్రాన్ 3:31** :- " ఓ! ప్రవక్తా! వారికి తెలుపండి " మీరు అల్లాహ్ ను ప్రేమిస్తుంటే నన్ను అనుసరించండి, నిశ్చయంగా అప్పుడు అల్లాహ్ మిమ్ములను ప్రేమిస్తాడు మరియు మీ పాపములను క్షమిస్తాడు."

قال الله تعالى:﴿ لَقَدْ كَانَ لَكُمْ فِي رَسُولِ اللَّهِ أُسْوَةٌ حَسَنَةٌ﴾ [الأحزاب:٢١]

ఆ) అహ్ జాబ్ 33:21 :- " నిశ్చయంగా అల్లాహ్ యొక్క ప్రవక్త లో మీకు మంచి ఆదర్శము ఉన్నది"

قال الله تعالى:﴿قُلْ يَا أَ يُّـهَا النَّاسُ إِنِّي رَسُولُ اللّهِ إِلَيْـكُمْ جَـمِيعًا الَّذِي لَهُ مُلْكُ السَّمَـاوَاتِ وَالأَرْضِ لا إِلَهَ إِلاَّ هُوَ يُـحْيِـي وَيُمِيتُ فَآمِنُواْ بِاللّهِ وَرَسُولِهِ النَّبِيِّ الأُمِّيِّ الَّذِي يُؤْمِنُ بِاللّهِ وَكَلِمَـاتِهِ وَاتَّبِعُوهُ لَعَلَّكُمْ تَـهْتَدُونَ﴾ [الأعراف:١٥٨]

ఇ) అల్ ఆరాఫ్ 7:158 :- (ఓ! ప్రవక్తా!) ప్రకటించండి "మానవులారా! నేను మీ అందరి వైపునకు అల్లాహ్‌చే పంపబడిన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను. ఆయన భూమ్యాకాశాలకు రాజు. ఆయన తప్ప

ఎవ్వరూ ఆరాధనకు అర్హులు కారు. ఆయనే జీవితాన్ని ప్రసాదిస్తాడు. ఆయనే మృత్యువును ఇస్తాడు. కనుక అల్లాహ్ ను విశ్వసించండి మరియు ఆయన పంపిన నిరక్షరాసి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం విశ్వసించండి. ఆయన అల్లాహ్‌ను , ఆయన సూక్తులను విశ్వసించువాడు. ఆయనను అనుసరించండి, మీరూ సరైన మార్గము పొందగలరు. "

**2.3) ప్రేమించుట** :

قال الله تعالى:﴿قُلْ إِن كَانَ آبَاؤُكُمْ وَأَبْنَآؤُكُمْ وَإِخْوَانُكُمْ وَأَزْوَاجُكُمْ وَعَشِيرَتُكُمْ وَأَمْوَالٌ اقْتَرَفْتُمُوهَا وَتِجَارَةٌ تَخْشَوْنَ كَسَادَهَا وَمَسَاكِنُ تَرْضَوْنَهَا أَحَبَّ إِلَيْكُم مِّنَ اللّهِ وَرَسُولِهِ وَجِهَادٍ فِي سَبِيلِهِ فَتَرَبَّصُواْ حَتَّى يَأْتِيَ اللّهُ بِأَمْرِهِ وَاللّهُ لاَ يَهْدِي الْقَوْمَ الْفَاسِقِينَ﴾ [التوبة:٢٤]

**అత్తౌబా 9:24**:- (ఓ ప్రవక్తా!) "ప్రకటించండి. ఒకవేళ మీ తండ్రులు, మీ కుమారులు, మీ సోదరులు, మీ భార్యలు, మీ ఆప్తులు, మీరు సంపాదించిన ఆస్తిపాస్తులు, మందగిస్తుందని భయపడే మీ వ్యాపారం, మీకు ఇష్టమైన మీ గృహాలు అల్లాహ్ కంటే ఆయన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే, అల్లాహ్ మార్గంలో శ్రమించటం కంటే మీకు కనుక ఎక్కువ ప్రియమైతే, అల్లాహ్ తన తీర్పును పంపేటంత వరకూ నిరీక్షించండి. అల్లాహ్ దోషులకు సన్మార్గం చూపడు"

**وقال النبي ﷺ : ( لا يؤمن أحدكم حتى أكون أحب إليه من والده وولده والناس أجمعين ) رواه البخاري .**

**బుఖారి హదీథ్ గ్రంథం** :- ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఈ విధముగా ఉద్బోధించారు. "తల్లిదండ్రులు, భార్యాపిల్లలు, ప్రపంచములోని ఇతర మానవులందరి కన్నా నన్ను ఎక్కువగా అభిమానించనంత వరకు మీలో ఏ ఒక్కడూ నిజమైన విశ్వాసి కాజాలడు."

2.4) **ప్రవక్త ముహమ్మద్** సల్లల్లాహు అలైహి వ సల్లం **చూపిన పద్ధతి ప్రకారమే ఆరాధనలు పాటించుట** :-

قال الله تعالى:﴿وَمَا يَنطِقُ عَنِ الْهَوَى﴾ [النجم:٣]

**అన్నజం 53:3** : " మరియు ఆయన (ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం) తనంతట తాను ఏమీ పలుకరు "

**قال رسول الله ﷺ: (من عمل عملاً ليس عليه أمرنا فهو رد) رواه مسلم**

**ముస్లిం హదీథ్ గ్రంథం**:- ఎవరైతే (ఇస్లాం) ధర్మములో నేను (ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) తెలుపని పద్ధతిని అవలంభించారో, అది (మర్‌దూద్) స్వీకరించబడదు. (అంటే అది తప్పు పద్ధతి)

قال الله تعالى:﴿مَّنْ يُطِعِ الرَّسُولَ فَقَدْ أَطَاعَ اللّهَ وَمَن تَوَلَّى فَمَا أَرْسَلْنَاكَ عَلَيْهِمْ حَفِيظًا﴾ [النساء:٨٠]

**అన్నిసా 4:80** :- "ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లంను అనుసరించుట నిజానికి అల్లాహ్‌ని శిరసావహించుట"

**2.5) ప్రవక్త ముహమ్మద్** సల్లల్లాహు అలైహి వ సల్లంకు **కష్టం కలిగించకూడదు :-**

قال الله تعالى:﴿ وَمِنْهُمُ الَّذِينَ يُؤْذُونَ النَّبِيَّ وَيِقُولُونَ هُوَ أُذُنٌ قُلْ أُذُنُ خَيْرٍ لَّكُمْ يُؤْمِنُ بِاللّهِ وَيُؤْمِنُ لِلْمُؤْمِنِينَ وَرَحْمَةٌ لِّلَّذِينَ آمَنُواْ مِنكُمْ وَالَّذِينَ يُؤْذُونَ رَسُولَ اللّهِ لَهُمْ عَذَابٌ أَلِيمٌ﴾ [التوبة:٦١]

**అత్తౌబా 9:61** :- "వారిలో కొందరు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ మాటలతో నొప్పించే వారు ఉన్నారు. "ఈయన ఎప్పుడూ లోకుల మాటలు వింటాడు" అని అంటారు. ఇలా తెలుపండి "ఆయన మీ మేలు కొరకే అట్లా

ఉన్నారు. అల్లాహ్‌ని విశ్వసిస్తాడు మరియు విశ్వసించినవారిని నమ్ముతాడు. మీలో విశ్వాసులకై కారుణ్యమూర్తి. అల్లాహ్ యొక్క ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లంను నొప్పించువారికి అతి క్లిష్టమైన శిక్ష పడుతుంది.”
నొప్పించటం (కష్టపెట్టడం) అంటే ఏ విధంగా నొప్పించినా కష్టపెట్టినట్లే. ఉదా - ఆయన గురించి చెడు మాట్లాడినా, ఆయన పై అవతరింపబడిన ఖుర్‌ఆన్ గురించి చెడు మాట్లాడినా, ఆయన బోధనల గురించి గాని, ఆయన ఆచరణ పద్ధతి(సున్నత్) గురించి గాని చెడు మాట్లాడినా లేక ఆయన సంతతి, ఆయన భార్యలు లేదా ఆయన అనుచరుల గురించి చెడు పలికినా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం ను కష్టపెట్టినట్లే.

### 2.6) ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై దీవెనలు (దరూద్, సలాములు) పంపుట:-

﴿إِنَّ اللَّهَ وَمَلائِكَتَهُ يُصَلُّونَ عَلَى النَّبِيِّ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا صَلُّوا عَلَيْهِ وَسَلِّمُوا تَسْلِيمًا﴾ [الأحزاب:٥٦]
**అల్ అహ్‌జాబ్ 33:56** :- “ నిశ్చయం గా అల్లాహ్ మరియు దైవదూతలు దైవప్రవక్త పై “దరూద్” ను పంపుతారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా ఆయన పై దరూద్ మరియు సలాములు పంపండి.”

**وعَنْ أَبِي هُرَيْرَةَ ﷺ : أَنّ رَسُولَ اللّهِ ﷺ قَالَ: (مَنْ صَلّى عَلَيّ وَاحِدَةً، صَلّى الله عَلَيْهِ عَشْراً) صحيح مسلم**
**ముస్లిం హదీసు గ్రంథం:-** అబుహురైరా రదియల్లాహు అన్హు ఉల్లేఖిన ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా ఉద్భోదించారు - ఎవరైతే నా పై ఒక్కసారి దరూద్ చదివిన ఎడల అల్లాహ్ వారిపై పది సార్లు కరుణ కురిపిస్తాడు.

**لحديث كعب بن عجرة ﷺ : ( قولوا اللّهمّ صل على محمدٍ وعَلَى آلِ محمدٍ كما صليتَ على إبراهيمَ وعلى آلِ إبراهيمَ إنكَ حَميدٌ مَجيد، اللّهمّ بارك على محمدٍ وعلى آلِ محمدٍ كما باركتَ على إبراهيم وعلى آلِ إبراهيمَ إنّكَ حَميدٌ مَجيد) صحيح البخاري**

**బుఖారి హదీథ్ గ్రంథంలో తెలిపిన దరూద్ చదివే విధానం** - “అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమిదున్ మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా బారక్త అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదున్ మజీద్.” - ఓ! అల్లాహ్! నీవు (ప్రవక్త) ముహమ్మద్ పై కరుణ ప్రసాదించు మరియు ముహమ్మద్ యొక్క సంతతి (అనుచరుల) పై , ఏ విధంగానైతే (ప్రవక్త) ఇబ్రాహీమ్ పై మరియు ఆయన సంతతి పై కరుణ ప్రసాదించావో. నిశ్చయంగా సకల స్తోత్రములు నీ కొరకే మరియు సకల ఘనతలకు అర్హుడు నీవే. ఓ! అల్లాహ్! శుభాలు ప్రసాదించు ముహమ్మద్ పై మరియు ముహమ్మద్ యొక్క సంతతి (అనుచరుల) పై, ఏ విధంగానైతే నీవు ప్రవక్త ఇబ్రాహీం మరియు ఆయన సంతతి పై శుభాలు ప్రసాదించినావో. నిశ్చయంగా సకల స్తోత్రములకు మరియు సకల ఘనతలకు అర్హుడవు నీవే.

## 3.0 తౌహీద్ : ఒకే ఒక లేదా ఏక దైవత్వం లేదా ఏకత్వం అని అర్థము.

తౌహీద్ అల్లాహ్! అల్లాహ్ (దేవుడు) ఒక్కడే అని నమ్ముట. ఆయనే మా ప్రభువు మరియు ఆయనే నిశ్చయముగా, నిజముగా మా యొక్క పాలకుడు, పోషకుడు, చక్రవర్తి, మాలిక్ అని నమ్మాలి. అంతే కాక అల్లాహ్ (ప్రభువు) యొక్క శుభనామములను కూడా నమ్మి, అల్లాహ్ ఒక్కడే ఆరాధనకు అర్హుడని నమ్మాలి.
దీనిని బట్టి అర్థం అయ్యేది ఏమిటంటే సకల ప్రార్థనలు, ఆరాధనలు విధేయత కేవలం ఒక్క అల్లాహ్ కొరకే తగును. ఉచ్ఛరించే ప్రార్ధన కానీయండి, లేక అచరించే ఆరాధన కానీయండి, హృదయంలో భయపడే లేదా అభిమానించే

ఆలోచన కానీయండి ఒక్క అల్లాహ్ కొరకు మాత్రమే. దీనినే ఇస్లాం అంటారు. ఇక దీనినుంచే ఆజ్ఞలు, విధానాలు, పద్ధతులు తెలుసు కోవాలి. తౌహీద్ మూడు విధములుగా విడమర్చి తెలుపబడినది.

3.1) తౌహీద్ రుబూబియహ్ - కేవలం అల్లాహ్ మాత్రమే అన్ని కార్యాలు చేయగల సమర్థుడు.

3.2) తౌహీద్ ఉలూహియహ్ - కేవలం అల్లాహ్ కు మాత్రమే అన్ని రకాల ఆరాధనలు చెందుతాయి.

3.3) తౌహీద్ అస్మా విసిఫాత్ - అత్యుత్తమమైన పేర్లు, గుణ గుణాలన్నీ కేవలం అల్లాహ్ కే చెందుతాయి.

## తౌహీద్ (ఏక దైవారాధన) యొక్క లాభములు

**1) ఏక దైవారాధన (తౌహీద్)యే స్వర్గమున ప్రవేశింప జేయును మరియు నరకం నుండి విముక్తి కావించును.**

**అల్ మాయిద 5:72** :- "మర్యమ్ కుమారుడైన మసీహ్ యే అల్లాహ్" అని అన్న వారు నిశ్చయంగా అవిశ్వాసానికి పాల్పడినట్లే. వాస్తవానికి మసీహ్ ఇలా అన్నాడు " ఓ ఇస్రాయీలు సంతతి వారా! అల్లాహ్ కు దాస్యం చెయ్యండి (ఆరాధించండి). ఆయన నాకూ ప్రభువే, మీకూ ప్రభువే. ఇతరులను అల్లాహ్‌కు భాగస్వాములుగా చేసే వారికి అల్లాహ్ స్వర్గాన్ని నిషేధించెను. నరకమే వారి నివాసం. అటువంటి దుర్మార్గులకు సహాయం చేయు వారు ఎవ్వరూ లేరు"

**ముస్లిం హదీథ్ గ్రంథం** :- ఎవరైతే అల్లాహ్ కు సాటి కల్పించకుండా అల్లాహ్ తో కలిసారో (మరణించెనో), అతను స్వర్గమున ప్రవేశించును. ఎవరైతే అల్లాహ్‌కు సాటి కల్పించి మరణించెనో, అతను నరకమున ప్రవేశించును.

**హదీసు గ్రంథం** :- ఎవరైతే అల్లాహ్ స్వీకరణ కొరకు లా ఇలాహ ఇల్లల్లాహ్ (ఒక్క అల్లాహ్ తప్ప ఎవ్వరూ ఆరాధనకు అర్హులు లేరని) ప్రకటించారో, వారిపై అల్లాహ్ నరకమును నిషేధించెను.

**2) పుణ్యకార్యాల స్వీకరణకు ఏకదైవారాధన మొదటి షరతు, ఇంకా బహుదైవారాధన వలన కార్యాలు నాశనమగును.**

**జుమర్: 39:65** :-నిశ్చయంగా "నీ వైపు మరియు నీకు పూర్వపు ప్రవక్తల వైపు ఈవిధంగా వహీ(దైవవాణి) పంపబడినది - ఒకవేళ నీవు కూడా అల్లాహ్‌కు సాటి కల్పిస్తే నిశ్చయంగా నీ కార్యాలన్నీ వ్యర్థమై పోతాయి మరియు నీవు నష్టానికి గురౌతావు."

**అల్ కహ్ఫ్ 18:110** :- ప్రవక్తా! ఇలా పలకండి "నిశ్చయంగా నేను కేవలం మీ లాంటి ఒక మానవుణ్ణి. నా పై దైవవాణి పంపబడుతుంది. నిశ్చయంగా మీ దైవం కేవలం ఒక్కడే (అల్లాహ్). కనుక తన ప్రభువును కలుసు కోవాలని ఆశించువారు సత్కార్యాలు చేయాలి & ఆరాధనలో తన ప్రభువుకు ఎవ్వరినీ సాటి కల్పించరాదు"

**ఇమాం అబూ అబ్దుల్లాహ్ అస్తరీ (రహ) ఇలా తెలిపెను** "విశ్వసించుట అనగా, హృదయ పూర్వకంగా విశ్వసించి, సాక్ష్యమిచ్చి, సున్నత్ ప్రకారం అమలు పరచుట. అమలు లేకుండా సాక్ష్యమిచ్చిన ఎడల అది అవిశ్వాసము అగును. సాక్ష్యం మరియు అమలు ఉండి, విశ్వాసం లేని ఎడల అది కపటమగును. విశ్వాసంతో సాక్ష్యమిచ్చి అమలు కూడా ఉండి సున్నతు ప్రకారం లేని ఎడల అది బిద్అత్ (కల్పితం) అగును. తౌహీద్(ఏకదైవారాధన) తప్పులను చెరిపివేయును, చెడులను దూరం చేయును, పాపాలనుండి శుభ్రం చేయును. హదీస్ ఖుదసీలో ఇలా తెలుపబడెను "ఓ! ఆదంకుమారుడా! నీవు భూమి నిండినంత తప్పులతో నన్ను కలిసిన యెడల, ఒకవేళ నీవు

నాకు సాటి కల్పించకుండా ఉంటే, నేను నీకు భూమి నిండినంత క్షమాపణ ప్రసాదిస్తాను" అంటే అల్లాహ్‌కు సాటి కల్పించకుండా చనిపోతే అల్లాహ్ మొత్తం పాపాల్ని క్షమిస్తాడని అర్ధం.

## తౌహీద్ యొక్క భాగములు :

**3.1) తౌహీద్ యొక్క మొదటి భాగం - తౌహీద్ రుబూబియహ్**:- అల్లాహ్ యొక్క సార్వభౌమత్వం. అల్లాహ్‌యే సృష్టికర్త మరియు ప్రభువు. నిశ్చయంగా అల్లాహ్‌యే సృష్టికర్త, పోషించువాడు, పుట్టించువాడు, చావునిచ్చువాడు అని నమ్ముట. అంటే సకల కార్యాలందు అల్లాహ్‌కు ఎవ్వరూ తోడు లేరు. అన్ని కార్యాలు ఒకే ఒక్క అల్లాహ్ నిర్వహిస్తాడు. అల్లాహ్ ఒక్కడే సృష్టికర్త అని విగ్రహారాధకులు కూడా నమ్మేటి వారు. అల్లాహ్‌కు సాటి కల్పించేవారు కూడా నమ్ముతారు.

﴿وَلَئِن سَأَلْتَهُم مَّنْ خَلَقَ السَّمَاوَاتِ وَالأَرْضَ لَيَقُولُنَّ اللَّهُ قُلِ الْحَمْدُ لِلَّهِ بَلْ أَكْثَرُهُمْ لا يَعْلَمُونَ﴾ [لقمان:٢٥]

**లుఖ్‌మాన్ 31:25** :- " ఒకవేళ మీరు వారిని భూమ్యాకాశాలను, సకలరాశిని ఎవరు సృష్టించారు? అడిగారను కోండి, వారు తప్పక అల్లాహ్ అని జవాబిస్తారు. మీరు ప్రకటించండి సకల స్తోత్రములు అల్లాహ్ కొరకే. కాని వారిలో చాలా మంది అజ్ఞానులు."

قال الله تعالى:﴿قُلْ مَن يَرْزُقُكُم مِّنَ السَّمَاء وَالأَرْضِ أَمَّن يَمْلِكُ السَّمْعَ والأَبْصَارَ وَمَن يُخْرِجُ الْحَيَّ مِنَ الْمَيِّتِ وَيُخْرِجُ الْمَيَّتَ مِنَ الْحَيِّ وَمَن يُدَبِّرُ الأَمْرَ فَسَيَقُولُونَ اللّهُ فَقُلْ أَفَلاَ تَتَّقُونَ * فَذَلِكُمُ اللّهُ رَبُّكُمُ الْحَقُّ فَمَاذَا بَعْدَ الْحَقِّ إِلاَّ الضَّلاَلُ فَأَنَّى تُصْرَفُونَ﴾ [يونس:٣١-٣٢]

**యూనుస్ 10:31 – 32** :-"వారిని అడగండి! భూమ్యాకాశాల నుండి మీకు ఉపాధి ఎవరు ఇస్తున్నారు? వినేశక్తి, చూచేశక్తి ఎవరి ఆధీనంలో ఉన్నాయి? నిర్జీవికి జీవం పోసేవాడు ఎవరు? జీవినుండి ప్రాణం తీసేవారు ఎవరు? ఈ విశ్వవ్యవస్థను నడుపించువారు ఎవరు? అల్లాహ్! అని తప్పకుండా వారు జవాబిస్తారు. వారిని అడగండి మరి మీరు ఎందుకు భయపడటం లేదు? ఆ అల్లాహ్ యే మీ నిజమైన ప్రభువు మరియు వాస్తవం తెలిసిన తర్వాత (సత్యాన్ని తృణీకరిస్తే) మార్గభ్రష్టత తప్ప మిగిలేది ఏమిటి? అసలు మీరు ఏ మార్గమున పోవుచున్నారు?"

قال الله تعالى:﴿وَلَئِن سَأَلْتَهُم مَّنْ خَلَقَ السَّمَاوَاتِ وَالْأَرْضَ لَيَقُولُنَّ خَلَقَهُنَّ الْعَزِيزُ الْعَلِيمُ﴾ [الزخرف:٩]

**జఖ్‌రుఖ్ 43:9** :- ఒక వేళ మీరు వారిని " భూమ్యాకాశాల్ని సృష్టించింది ఎవరు అని" అడిగితే నిశ్చయంగా వారు " మహాబలవంతుడు, మహాజ్ఞాని (అల్లాహ్) యే సృష్టించాడు " అని అంటారు.

**సృష్టికర్త ఉనికి యొక్క నిరూపణ** :- సృష్టించువాడు లేకనే సృష్టి ఉనికి లోకి రాదు. ఏ వస్తువు కూడా తనంతట తానుగా ఉనికి లోకి రాదు. ఏ పని కూడా తనంతట తాను అయిపోదు. ఉనికి లో ఉన్న మూలకములను తీసుకొని ఒక వస్తువు తయారు చేయుట కొరకే ఎన్నో పెద్ద పెద్ద కర్మాగారములు కావాలి.ఆ మూలకములు ఉనికిలోకి తెచ్చినవాడే అల్లాహ్ (సకల రాశి సృష్టికర్త,పాలకుడు,పోషకుడు).అంటే అల్లాహ్ యొక్క సృష్టి నుంచి మేము లబ్ది పొందటం తప్ప దానిని ఏం చేయలేము. దానినే సృష్టి అంటారు. దానిని సృష్టించిన వానిని అల్లాహ్ (సృష్టికర్త) అంటారు. అటువంటి సృష్టికర్తను విడిచి సృష్టిని ఆరాధించుట ఎంత ఘోరమో ఆలోచించండి.

قال الله تعالى:﴿أَمْ خُلِقُوا مِنْ غَيْرِ شَيْءٍ أَمْ هُمُ الْخَالِقُونَ﴾ [الطور:٣٥]

**తూర్ 52:35** :- " ఏమిటీ వారు (సృష్టికర్త లేకుండా)తమంతట తామే పుట్టారా? లేక వారే సృష్టికర్తలా?"

قال الله تعالى:﴿اللَّهُ خَالِقُ كُلِّ شَيْءٍ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ وَكِيلٌ﴾ [الزمر:٦٢]

**జుమర్ 39:62:-** "అల్లాహ్ సకలరాశిని సృష్టించినవాడు మరియు అల్లాహ్ సృష్టినంతటినీ కనిపెట్టి ఉన్నవాడు." సకలరాశి సృష్టికర్త అల్లాహ్ యేనని బహుదైవారాధకులు కూడా నమ్మేటి వారు. (అంటే తౌహీద్ రుబూబియత్‌ని ముష్రిక్ లు కూడా నమ్మేటి వారు)

**గమనిక** :- సకలరాశి సృష్టికర్త అల్లాహ్‌యే అని నమ్మినంత మాత్రాన విధేయుడు(ముస్లిం) కాజాలడు. అల్లాహ్ యొక్క ఏకత్వం ప్రతి ఆరాధనలో తప్పక పాటించాలి.

## 3.2) తౌహీద్ యొక్క రెండవ భాగం - తౌహీద్ ఉలూహియ్యహ్ (తౌహీద్ అల్ ఇబాదహ్)

"ఏకదైవారాధన" అంటే సకల విధాల ఆరాధనలు కేవలం అల్లాహ్ కొరకే చేయాలి. అల్లాహ్ యే వాస్తవంగా ఆరాధనకు అర్హుడు. వేరే ఎవ్వరూ, ఏవిధమైన ఆరాధనకు అర్హులు కారు. ఎంత పెద్ద వారైనా అల్లాహ్‌తో పాటు ఆరాధనకు ఎట్టి పరిస్థిలోను అర్హులు కానేకారు. ప్రవక్తలు (సత్యసందేశపరులు) అందరూ తౌహీద్ రుబూబియత్‌తో పాటు తౌహీద్ ఉలూహియత్ కూడా ఇచ్చి పంపబడ్డారు. అల్లాహ్ , ప్రవక్తలందరినీ సకలరాశి సృష్టికర్త అయిన ఒకే ఒక అల్లాహ్‌ని మాత్రమే ఆరాధించమని, అల్లాహ్‌కు సాటి కల్పించకండి అని చెప్పటానికి మరియు వారిని భ్రష్టమార్గము నుండి సన్మార్గము వైపుకు నడపటానికి మాత్రమే పంపించెను. అల్లాహ్ కు సాటి కల్పించిన వారిని భయంకర నరకశిక్ష గురించి భయపెట్టడానికి మరియు అల్లాహ్ ఆజ్ఞలను శిరసావహించిన వారికి స్వర్గలోక సౌఖ్యాల గురించిన శుభవార్తను చాటిచెప్పటానికి పంపించెను.

﴿وَلَقَدْ أَرْسَلْنَا نُوحًا إِلَى قَوْمِهِ إِنِّي لَكُمْ نَذِيرٌ مُّبِينٌ * أَن لاَّ تَعْبُدُواْ إِلاَّ اللّهَ إِنِّيَ أَخَافُ عَلَيْكُمْ عَذَابَ يَوْمٍ أَلِيمٍ﴾ [هود:٢٥-٢٦]

**హూద్ 11:26**:- నిశ్చయంగా మేము నూహ్ (అలైహిస్సలామ్) ను ఆయన సమాజం వద్దకు ప్రవక్తగా పంపాము. (ఆయన వారితో) "నేను మిమ్ములను స్పష్టంగా హెచ్చరింస్తున్నాను. అల్లాహ్ ను తప్ప మరెవ్వరినీ ఆరాధించకండి. (అలా చేస్తే) మీ పై బాధాకరమైన శిక్ష వచ్చి పడే రోజు గురించి భయపడు తున్నాను"

{**హూద్ 11:50**:- మరియు ఆద్ సమాజం వైపునకు వారి సోదరుడు హూద్ (అలైహిస్సలామ్)ని పంపాము.ఆయన "ఓ నా జాతి ప్రజలారా! కేవలం ఒక్క అల్లాహ్‌నే ఆరాధించండి. ఆయన తప్ప వేరే ఆరాధ్యుడు ఎవ్వరూ లేరు. (మీవన్నీ అభూతకల్పనలు తప్ప మరేమీ కావు) నిశ్చయంగా మీరు అభాండము మోపువారు." **హూద్ 11:61** :- సమూద్ సమాజం వైపునకు వారి సోదరుడు సాలేహ్ (అలైహిస్సలామ్) ని పంపాము. ఆయన "ఓ నా ప్రజలారా! ఒక్క అల్లాహ్‌నే ఆరాధించండి. ఆయన తప్ప వేరే దేవుడు ఎవ్వరూ లేరు." అని పలికెను. **హూద్ 11:84**:- మేము మదియన్ వద్దకు వారి సోదరుడు షుఅయిబ్(అలైహిస్సలామ్)ని పంపాము. ఆయన చేసిన బోధన - "ఓ నా జాతిప్రజలారా! కేవలం అల్లాహ్‌నే ఆరాధించండి. ఆయన తప్ప వేరే దేవుడెవ్వరూ లేరు" }

మూసా(అలైహిస్సలామ్) ఫిరౌన్‌తో సంభాషించినది అల్లాహ్ ఈ విధముగా ఖుర్ఆన్‌లో వివరించెను.

﴿قَالَ فِرْعَوْنُ وَمَا رَبُّ الْعَالَمِينَ * قَالَ رَبُّ السَّمَاوَاتِ وَالأَرْضِ وَمَا بَيْنَهُمَا إن كُنتُم مُّوقِنِينَ﴾
الشعراء:٢٣-٢٤

**షూరా 26:23 – 24** :- ఫిరౌన్ మూసా (అలైహిస్సలామ్) తో ఇలా అనెను. "విశ్వ ప్రభువు అంటే ఎవరు? "(మూసా అలైహిస్సలామ్) ఇలా పలికెను "ఆకాశాలకు, భూమికి మరియు వాటి మధ్య ఉన్న సమస్తానికి ప్రభువు - నీవు నమ్మే వాడివే అయితే !"

{**అరాఫ్ 7:140** మూసా అలైహిస్సలామ్) ఇలా అన్నారు "ఏమిటి అల్లాహ్ ని కాకుండా వేరే వాటిని మీ కొరకు దైవంగా నిశ్చయించాలా? వాస్తవానికి ప్రపంచంలోని సమస్త సమాజాలపై మీకు ఔన్నత్యాన్ని ప్రసాదించింది అల్లాహ్ యే"}

قال الله تعالى:﴿إِنَّ اللّهَ رَبِّي وَرَبُّكُمْ فَاعْبُدُوهُ هَذَا صِرَاطٌ مُّسْتَقِيمٌ﴾ [آل عمران:٥١]

**ఆలే ఇమ్రాన్ 3:51** :- (ఈసా అలైహిస్సలామ్ తన ప్రజల నుద్దేశించి ఇలా ఉద్భోదించారు) " నిశ్చయంగా నా యొక్క మరియు మీ యొక్క ప్రభువు అల్లాహ్ యే. మీరంతా ఆయన్నే ఆరాధించండి. ఇదియే ఋజుమార్గము."

అల్లాహ్ చిట్ట చివరి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) తో ఇలా పలకమని ఆదేశించెను.

قال الله تعالى:﴿قُلْ يَا أَهْلَ الْكِتَابِ تَعَالَوْاْ إِلَى كَلَمَةٍ سَوَاء بَيْنَنَا وَبَيْنَكُمْ أَلاَّ نَعْبُدَ إِلاَّ اللّهَ وَلاَ نُشْرِكَ بِهِ شَيْئًا وَلاَ يَتَّخِذَ بَعْضُنَا بَعْضاً أَرْبَابًا مِّن دُونِ اللّهِ فَإِن تَوَلَّوْاْ فَقُولُواْ اشْهَدُواْ بِأَنَّا مُسْلِمُونَ﴾ [آل عمران:٦٤]

**ఆలే ఇమ్రాన్ 3:64**:-"(ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అనండి - దైవగ్రంధాలు నొసంగబడిన ప్రజలారా! మాకు మీకు మధ్య సమానమైన ఒకే విషయం వైపునకు రండి. మనం అల్లాహ్‌కు తప్ప మరెవ్వరికీ దాస్యం చేయరాదు. ఆయనకు భాగస్వాములుగా ఎవ్వరినీ చేయరాదు. మనలోని వారెవ్వరూ అల్లాహ్‌ను తప్ప మరొకరిని తమ దైవంగా చేసుకోరాదు"

قال الله تعالى:﴿يَا أَيُّهَا النَّاسُ اعْبُدُواْ رَبَّكُمُ الَّذِي خَلَقَكُمْ وَالَّذِينَ مِن قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُونَ﴾ [البقرة:٢١]

**అల్ బఖర 2:21**:- "ఓ మానవులారా! మిమ్ములను మీ పూర్వీకుల్ని సృష్టించిన ఆ ప్రభువు (అల్లాహ్) నే ఆరాధించండి (పూజించండి). దీని ద్వారా నే తమను తాము రక్షించుకోగలరు."

قال الله تعالى:﴿يَا أَيُّهَا النَّاسُ اعْبُدُواْ رَبَّكُمُ الَّذِي خَلَقَكُمْ وَالَّذِينَ مِن قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُونَ﴾ [النحل:٣٦]

**అన్నహల్ 16:36**:-"మేము ప్రతిసమాజం వద్దకు ప్రవక్తలను పంపాము (ఇలా తెలుపుటకు) ఏకైక అల్లాహ్(సకల రాశి సృష్టికర్త) నే ఆరాధించండి మరియు అల్లాహ్‌ని తప్ప స్వకల్పిత దేవుళ్ళను ఆరాధించకండి (మిథ్యా దైవాలకు దూరంగా ఉండండి).పైన తెలుపబడిన ఖుర్ఆన్ యొక్క సూక్తుల్లో మనం గమనించింది - ప్రతి ప్రవక్త తమ సమాజం వారిని ఉద్దేశించి పలికిన మొదటి హితోపదేశం.

قال الله تعالى:﴿قَالَ يَا قَوْمِ اعْبُدُواْ اللّهَ مَا لَكُم مِّنْ إِلَهٍ غَيْرُهُ أَفَلاَ تَتَّقُونَ﴾ [الأعراف:٦٥]

**అల్ అరాఫ్ 7:65**:- "ఓ నా జాతి ప్రజలారా! మీరు ఒకే అల్లాహ్‌ని ఆరాధించండి, స్తోత్రించండి, ప్రార్థించండి. ఆయన తప్ప వేరే దేవుళ్ళెవరూ లేరు"

## ఆరాధన యొక్క అర్థం (సారాంశం)

విధేయత లేదా సంతోషంగా విధేయత చూపుట. ఇస్లాంలో ఆరాధన అంటే అల్లాహ్‌కు విధేయుడు అగుట. ఏ ఆజ్ఞలనైతే అల్లాహ్ ప్రవక్త ద్వారా మనకు తెలియజేసెనో, వాటిని తు.చ. తప్పకుండా పాటించుటయే విధేయత చూపుట అగును. అల్లాహ్‌కు ఇష్టమైన ప్రతి పని, అది ఏదైనా సరే, కనపడేది కానీవండి, కనపడనది కానీవండి, మనసులో ఆలోచన కానీవండి, నోటితో పలికే పలుకులు కానీవండి, చేతులతో చేసే పనులు కానీవండి ఆరాధన (ఇబాదత్) అనబడును. అంటే ప్రతి ముస్లిం యొక్క బాధ్యత ఏమిటంటే, అల్లాహ్ యొక్క ఆరాధనలో కాస్త చిన్నపాటి భాగస్వామ్యం యొక్క వాసన కూడా లేకుండా చేయాలి మరియు ప్రతి కార్యమును మన ప్రవక్త సల్లల్లాహు వ అలైహి వసల్లం తెలిపిన విధంగానే అమలు చేయాలి మరియు స్వకల్పిత కార్యములు చేయరాదు.

**స్వీకరించబడే ఆరాధనలు (ఇబాదహ్)**: నమాజు, కాబా యొక్క తవాఫు, హజ్, ఉపవాసములు, దుఆ, సజ్దా(~సాష్టాంగం), రుకూ, అల్లాహ్ యొక్క భయం, అల్లాహ్ పైనే నమ్మకం ఉంచుట, అల్లాహ్ నే సహాయం కోరుట, యాచించుట, ఆశించుట, అల్లాహ్ స్వీకరణ కోసం ఎతేకాఫ్ పాటించుట, ప్రార్థన, ఆరాధన, విధేయత, శరణు వేడుట, దైవభీతి, ప్రేమ, అభిమానం, మనసులోని ఏకాగ్రత, అల్లాహ్ వైపు మనస్సు లగ్నమై ఉండుట, బలి, దానం, వేడుకొనే సకల విధానములు - కేవలం అల్లాహ్ కొరకే ప్రత్యేకించుట.... ఇంకా ఏవైతే ఖుర్ఆన్ మరియు హదీసులలో చేయమని ఆదేశింపబడినాయో వాటిని చేయుట మరియు నిషేధింపబడినాయో వాటి నుండి దూరంగా ఉండుట. మరి ఎవరైనా వీటిని అల్లాహ్ కొరకు కాకుండా వేరే వారి కొరకు చేసిన ఎడల అతడు ముష్రిక్ (బహుదైవారాధకుడు) అగును.

﴿وَمَن يَدْعُ مَعَ اللَّهِ إِلَـهًا آخَرَ لا بُرْهَانَ لَهُ بِهِ فَإِنَّمَـا حِسَابُهُ عِندَ رَبِّهِ إِنَّهُ لا يُفْلِحُ الكَافِرُونَ﴾
[المؤمنون:١١٧]

**మూమినూన్ 23:117**:- "ఎవరైతే అల్లాహ్‌తో పాటు వేరే ఆధారం లేని వారిని వేడుకొనే వారి లెక్క వారి ప్రభువు వద్ద ఉన్నది. నిశ్చయంగా అవిశ్వాసులు ఎప్పటికీ సాఫల్యం(ముక్తి) పొందలేరు."

قال الله تعالى:﴿وَ أَنَّ الْمَسَاجِدَ لِلَّهِ فَلا تَدْعُوا مَعَ اللَّهِ أَحَدًا﴾ [الجن:١٨]

**జిన్ 72:18**:-"మస్జిద్ లు ఒక్క అల్లాహ్‌కే పరిమితం, మరి అల్లాహ్‌తో పాటు మరెవరినీ యాచించకండి (ప్రార్థించకండి), వేడుకోకండి" అంటే ఆరాధనలన్నీ ఒక్క అల్లాహ్ కొరకే ప్రత్యేకించి అంకితం చేయుట.

## షిర్క్ (బహు దైవారాధన లేదా విగ్రహారాధన) ఎలా ప్రారంభమైనది ?

షిర్క్ (అల్లాహ్ కు సాటి కల్పించుట) గురించి తెలుసుకున్న తర్వాత, అది ఈ లోకంలో ఎలా ప్రారంభమైనదో తెలుసుకోవటం మంచిది. షిర్క్ మొట్టమొదట నూహ్ అలైహిస్సలాం కు పూర్వపుకాలంలో ప్రారంభం అయినది. అల్లాహ్ నూహ్ అలైహిస్సలాం ను వారి సంతతి వద్దకు ప్రవక్తగా చేసి పంపినప్పుడు ఆయన వారిని విగ్రహారాధనను విడనాడవలసినదిగా ఉద్బోధించారు, సకలరాశి సృష్టికర్త అయిన ఒకే ఒక అల్లాహ్ యొక్క ఆరాధన వైపునకు పిలిచారు. దానితో వారు ఆయనను వ్యతిరేకించారు, విగ్రహారాధనకు కట్టుబడి ఉంటానికి పూనుకున్నారు, ఆయనను ఉపదేశాలను తిరస్కరించారు, ఆయనను కష్టపెట్టడం ప్రారంభించారు. ఇంకా వారు ఇలా ప్రకటించారు.

**నూహ్ 71:23:-** “ మరియు వాళ్ళు అన్నారు - ఎట్టి పరిస్థితిలోను మన దేవుళ్ళను (విగ్రహారాధన ను) వదలవద్దు. మరియు వద్ మరియు సువాఅ మరియు యగూస్ మరియు యఊఖ్ మరియు నసరా ని వదలవద్దు అన్నారు.”

పై వాక్యం యొక్క వివరణ (సహీ బుఖారీ) లో అబ్దుల్లాహ్ ఇబ్నె అబ్బాస్ రదియల్లాహు అన్హుమా యొక్క ఉల్లేఖన లో ఇలా వివరించబడినది - ఈ పేర్లన్నీ నూహ్ అలైహిస్సలాం కాలంనాటి ప్రజలలోని పుణ్యపురుషుల పేర్లు. వీరు చనిపోయిన తర్వాత షైతాన్ ఇట్లా ఉసి కొల్పెను.” మీరు మీ సభలలో ఆ పుణ్యపురుషుల ఫొటోలు, విగ్రహములు చేసి ఉంచి వారి గురించి తెలియజేస్తుండండి” వారు అదే విధముగా చేయటం ప్రారంభించారు. కాని ఆ ప్రజలు వారిని ఆరాధించలేదు. తర్వాత ఈ విధంగా విగ్రహాలు తయారు చేసి వారు చనిపోయారు. వారి తర్వాత వచ్చిన ప్రజలు ఆ విగ్రహాలను ఆరాధించటం (పూజించడం) ప్రారంభించారు.

హాఫిజ్ ఇబ్నె అల్ ఖయ్యిం (రహిమహుల్లాహ్) ఇలా విశదీకరించారు - “చాలామంది మతగురువులు ఇలా తెలిపారు. ఆ పుణ్యపురుషులు చనిపోయినప్పుడు ప్రజలు వారి సమాధుల వద్ద గుమిగూడి తపస్సులు(ధ్యానం) చేసెడివారు. ఆ తర్వాత వారి ఫొటోలు(చిత్రపటాలు), విగ్రహాలు తయారు చేశారు. ఇంకా కాలం మారే కొద్దీ, వారి తరువాత ప్రజలు వాటిని పూజించటం ప్రారంభించారు.” కాబట్టి దీని వలన అర్థం మవుతున్నది ఏమిటంటే షిర్క్ (బహు దైవారాధన లేదా అల్లాహ్ కు సాటి కల్పించుట) ప్రారంభమగుటకు అసలు కారణం పుణ్యపురుషుల విషయంలో గులూ (హద్దు మీరటం) చేయటమే. పుణ్యపురుషుల విషయంలో హద్దు మీరి విధేయత చూపటం వలన ప్రజలలో షిర్క్ చోటు చేసుకుంటుంది.

**గులూ (హద్దు మీరటం) :-** ఎవరి గౌరవంలో అయినా వారిని అనుసరించడంలో మితిమీరి పోవటం. ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా సంభోధించెను.

قال الله تعالى:﴿يَا أَهْلَ الْكِتَابِ لاَ تَغْلُواْ فِي دِينِكُمْ وَلاَ تَقُولُواْ عَلَى اللّهِ إِلاَّ الْحَقِّ إِنَّمَا الْمَسِيحُ عِيسَى ابْنُ مَرْيَمَ رَسُولُ اللّهِ وَكَلِمَتُهُ أَلْقَاهَا إِلَى مَرْيَمَ وَرُوحٌ مِّنْهُ﴾ [النساء:١٧١]

**అన్నిసా 4:171**:- “గ్రంథప్రజలారా! మీ ధర్మవిషయంలో మితిమీరిపోకండి. మరియు అల్లాహ్ విషయంలో అసలు నిజం తప్ప వేరేది అనకండి. నిశ్చయంగా మసీహ్, మరియం కుమారుడు ఈసా (అలైహిస్సలాం) కేవలం అల్లాహ్‌చే పంపబడిన ప్రవక్త మరియు అల్లాహ్ యొక్క పలుకు మరియం వైపు పంపబడినది మరియు అల్లాహ్ నుండి పంపబడిన రూహ్ ప్రాణం”

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా ఉద్బోదించారు.”ఓ నా వంశంవారా! మీరు నన్ను పొగడటంలో మితి మీరి (హద్దులు దాటి) పోవద్దు. మీరు నన్ను అల్లాహ్ ప్రసాదించిన స్థానం నుండి పెంచవద్దు. ఏ విధంగా అయితే క్రైస్తవులు ఈసా అలైహిస్సలాం విషయంలో హద్దు దాటి పోయారో, వారు ఆయన్ని ఆరాధించటం ప్రారంభించారు.”

కాని అజ్ఞానులు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఉద్బోధనలు విడిచి, ఏదైతే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ నివారించారో దానికి వ్యతిరేకంగా హద్దులు దాటి క్రైస్తవుల మాదిరిగా, మత గురువులు మరియు పుణ్యపురుషుల సమాధులు నిర్మించి, పెద్ద పెద్ద కట్టడములు నిర్మించి ప్రార్థనలు, ఆరాధన మరియు సాష్టాంగం చేయుచున్నారు.

في الحديث عن عائشة رضي الله عنها ، عن النبي ﷺ قالت: لما نزل برسول الله ﷺ طفق يطرح خميصة له على وجهه، فإذا اغتم بها كشفها، فقال- وهو كذلك: (لعنة الله على اليهود والنصارى اتخذوا قبور أنبيائهم مساجد) . يحذر ما صنعوا ولولا ذلك أبرز قبره ، غير أنه خشي أن يتخذ مسجداً ، أخرجه الشيخان.

**ముత్తఫిఖ్ అలైహి**: ఆయిషా రదిఅల్లాహు అన్హా ఇలా ఉల్లేఖించారు. :- ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ తన జీవితం యొక్క అంతిమదశలో (అంటే ఆఖరిఘాడియలో) ఆయన తన దుప్పటిని ముఖంపై ఒకసారి కప్పుకుని మరల ముఖం నుంచి పక్కకి తీసి ఇలా పలికారు. "యూదులు మరియు క్రైస్తవుల పై అల్లాహ్ యొక్క శాపం కలుగుగాక! వారు తమ ప్రవక్త ల సమాధులను ప్రార్ధనాస్థలములుగా చేసివేశారు."

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వాళ్ళు చేసిన అంటే అల్లాహ్‌కు సాటి కల్పించే పనులనుండి తన వంశాన్ని హెచ్చరించుచుండెను. మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సమాధి బహిర్గతం కాకుండా ఉంచబడెను. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ అంత హెచ్చరించినప్పటికీ చాలా మంది కపట ముస్లింలు సమాధులపై గోరీలు కట్టుట, మరియు సమాధులను పటిష్ఠం చేసి వాటి వద్ద ప్రార్ధనలు చేయడం, చేయించడం జరుగుతుంది. మరియు ఎన్నో ఇస్లాం వ్యతిరేక కార్యకలాపాలు జరుపుతున్నారు. అంతే కాకుండా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణించలేదని, ఆయన పర్దా చేశారని ప్రచారం కూడా చేస్తున్నారు. వారి యొక్క ఈ అవగాహన ఇస్లాం యొక్క పునాదులకే వ్యతిరేకం. అల్లాహ్ ఇలా సంభోధించెను.

قال الله تعالى:﴿وَعِندَهُ مَفَاتِحُ الْغَيْبِ لاَ يَعْلَمُهَا إِلاَّ هُوَ﴾ [الأنعام:٥٩]

**అల్ అన్ఆమ్ 6:59** :- "అగోచరాల తాళం చెవులు అల్లాహ్ వద్దనే ఉన్నవి. ఆయన తప్ప మరెవ్వరూ ఎరుగరు."

قال الله تعالى:﴿إِنَّ اللَّهَ عِندَهُ عِلْمُ السَّاعَةِ وَيُنَـزِّلُ الْغَيْثَ وَيَعْلَمُ مَا فِي الْأَرْحَامِ وَمَا تَدْرِي نَفْسٌ مَّاذَا تَكْسِبُ غَدًا وَمَا تَدْرِي نَفْسٌ بِأَيِّ أَرْضٍ تَمُوتُ إِنَّ اللَّهَ عَلِيمٌ خَبِيرٌ﴾ [لقمان:٣٤]

**లుఖ్మాన్ 31:34**:- " నిశ్చయంగా అల్లాహ్ వద్దనే ప్రళయదిన జ్ఞానం ఉన్నది. ఆయనే వర్షం కుర్పిస్తునాడు. తల్లి గర్భంలోనిది ఆయనకే తెలుసును. రేపు చేయబోవునది ఎవ్వరికీ తెలియదు. ఏ ప్రదేశంలో చావు రాబోతుందో ఎవ్వరికీ తెలియదు. గుర్తుంచుకోండి-అల్లాహ్‌యే అన్నీ తెలిసినవాడు."

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గురించి అల్లాహ్ ఖుర్ఆన్‌లో ఇలా ప్రకటించెను.

قال الله تعالى:﴿قُل لاَّ أَمْلِكُ لِنَفْسِي نَفْعًا وَلاَ ضَرًّا إِلاَّ مَا شَاء اللّهُ وَلَوْ كُنتُ أَعْلَمُ الْغَيْبَ لاَسْتَكْثَرْتُ مِنَ الْخَيْرِ وَمَا مَسَّنِيَ السُّوءُ إِنْ أَنَاْ إِلاَّ نَذِيرٌ وَبَشِيرٌ لِّقَوْمٍ يُؤْمِنُونَ﴾ [الأعراف:١٨٨]

**అల్ ఆరాఫ్ 7:188** :- "ఒకవేళ నేను అగోచర జ్ఞానం కలిగి ఉంటే, నా కొరకు నేను ఎన్నో ప్రయోజనములు పొందేవాణ్ణి మరియు ఏ నష్టమూ కలిగేది కాదు."

قال الله تعالى:﴿قُل لا يَعْلَمُ مَن فِي السَّمَاوَاتِ وَالأَرْضِ الْغَيْبَ إِلا اللَّهُ وَمَا يَشْعُرُونَ أَيَّانَ يُبْعَثُونَ﴾ [النمل:٦٥]

**అన్నమల్ 27:65** :- " ప్రకటించండి ! అల్లాహ్ కు తప్ప అగోచర జ్ఞానం భూమ్యాకాశాల్లో మరెవ్వరికీ లేదు. "

**3.3) తౌహీద్ యొక్క మూడవ విభాగము** - అల్లాహ్ పేర్లు, గుణ గణాలు - అల్లాహ్ యొక్క పేర్లు మరియు గుణగణాల గురించి ఖుర్ఆన్ మరియు హదీసులలో తెలిపిన విధంగానే నమ్మాలి. మన ఆలోచనలకు

అతీతంగా, ఊహలకు అందని విధంగా, వేటికీ పోల్చకుండా, అవగాహన చేయకుండా, అన్నిటికీ ఉత్తమముగా, ఉదాహారణలు సూచించకుండా నమ్మాలి.

قال الله تعالى:﴿لِلَّذِينَ لاَ يُؤْمِنُونَ بِالآخِرَةِ مَثَلُ السَّوْءِ وَلِلّهِ الْمَثَلُ الأَعْلَىَ وَهُوَ الْعَزِيزُ الْحَكِيمُ﴾ [النحل:٦٠]

**అన్నహల్ 16:60** :- "ఆయనకు అందరి కంటే ఉన్నతమైన గుణాలు ఉన్నాయి."

قال الله تعالى:﴿وَلِلّهِ الأَسْمَاء الْحُسْنَى فَادْعُوهُ بِهَا وَذَرُواْ الَّذِينَ يُلْحِدُونَ فِي أَسْمَآئِهِ سَيُجْزَوْنَ مَا كَانُواْ يَعْمَلُونَ﴾ [الأعراف:١٨٠].

**అల్ ఆరాఫ్ 7:180**:-"అల్లాహ్ యే మంచిపేర్లకు అర్హుడు.ఆ మంచిపేర్లతోనే ఆయనను వేడుకోండి"

قال الله تعالى:﴿قُلْ إِنَّمَا حَرَّمَ رَبِّيَ الْفَوَاحِشَ مَا ظَهَرَ مِنْهَا وَمَا بَطَنَ وَالإِثْمَ وَالْبَغْيَ بِغَيْرِ الْحَقِّ وَأَن تُشْرِكُواْ بِاللّهِ مَا لَمْ يُنَزِّلْ بِهِ سُلْطَانًا وَأَن تَقُولُواْ عَلَى اللّهِ مَا لاَ تَعْلَمُونَ﴾ [الأعراف:٣٣]

**అల్ ఆరాఫ్ 7:33** :-"(ప్రవక్తా!) ఇలా పలకండి.'వీటిని నా ప్రభువు నిషేధించెను - సిగ్గుమాలిన పనులు, బహిరంగమైనవికాని లేక గుప్తముగా చేసే పాపములు మరియు సత్యానికి వ్యతిరేకంగా మితిమీరుట.అల్లాహ్ ఏ విధమైన ప్రమాణము అవతరింపజేయనప్పటికీ, మీరు ఇతరులను అల్లాహ్‌కు భాగస్వాములుగా కల్పించుట (అల్లాహ్ అన్నాడని). మీకు తెలియని విషయాన్ని మీరు అల్లాహ్ పేరుతో చెప్పటం.'"

﴿وَلاَ تَقْفُ مَا لَيْسَ لَكَ بِهِ عِلْمٌ إِنَّ السَّمْعَ وَالْبَصَرَ وَالْفُؤَادَ كُلُّ أُولئِكَ كَانَ عَنْهُ مَسْؤُولاً﴾ [الإسراء:٣٦]

**బని ఇస్రాయీల్ 17:36** :- "మీకు తెలియని విషయం వెంట పడకండి. నిశ్చయముగా కళ్ళూ, చెవులూ, మనస్సూ అన్నిటి విషయములోనూ విచారణ జరుగును."

قال الله تعالى:﴿لَيْسَ كَمِثْلِهِ شَيْءٌ وَهُوَ السَّمِيعُ البَصِيرُ﴾ [الشورى:١١]

**అష్షూరా 42:11**:-"ఆయన లాంటిది ఏదీ ఉనికిలోనే లేదు. ఆయన నిశ్చయంగా వినువాడు మరియు చూచువాడూనూ."

قال الله تعالى:﴿فَلاَ تَضْرِبُواْ لِلّهِ الأَمْثَالَ إِنَّ اللّهَ يَعْلَمُ وَأَنتُمْ لاَ تَعْلَمُونَ﴾ [النحل:٧٤]

**అన్నహల్ 16:74** :- "... అల్లాహ్ కు పోలికలను కల్పించకండి. అల్లాహ్ ఎరుగును, మీరెరుగరు."

ఇదే విధంగా ఖుర్ఆన్ & హదీథ్ లలో తెలుపబడిన అల్లాహ్ యొక్క పేర్లు మరియు గుణగణములను తప్పక విశ్వసించాలి. అంతేకాక అల్లాహ్ యొక్క పేర్లు మరియు గుణగణములను వేరే ఉనికిలోని వాటితో పోల్చకూడదు. అల్లాహ్ ప్రతి విషయములోనూ ఉత్తముడు, ఊహకి అందనంత ఉత్తముడు. అందుచే ఊహించి పోల్చకూడదు."

قال الله تعالى:﴿يَعْلَمُ مَا بَيْنَ أَيْدِيهِمْ وَمَا خَلْفَهُمْ وَلا يُحِيطُونَ بِهِ عِلْمًا﴾ [طه:١١٠]

**తాహా 20:110**:-"సృష్టిరాశుల జ్ఞానం అల్లాహ్ యొక్క ఔన్నత్యాన్నికి చేరలేవు.(మనిషి జ్ఞానము అల్లాహ్ యొక్క ఔన్నత్యాన్ని తాకలేవు)"

అల్లాహ్ యొక్క పేర్లు కొందరు మానవులు పెట్టుకుంటారు. కాని అల్లాహ్ యొక్క నామముల ఔన్నత్యాన్ని మానవులు ఎన్నటికీ చేరలేరు. అదే విధంగా అల్లాహ్ యొక్క గుణగణాల ఔన్నత్యాన్ని మానవుల గుణగుణాలు

చేరలేవు.ఉదా :- సమ్ఆ (వినుట), బసర్ (చూచుట). మన చూపు, మన వినికిడి పరిమితం, కాని అల్లాహ్ చూపు, వినికిడి అపరిమితం, మానవుల ఊహలకందనంత ఔన్నత్యంతో కూడుకున్నవి.

## 4.0 ఇస్లాం పరిధి నుంచి బహిష్కరింప జేసే కార్యములు:

క్రింద తెలుప బడిన అతి ఘోరమైన ఈ పది కార్యములు మానవుణ్ణి ఇస్లాం పరిధి నుంచి బహిష్కరింపచేయును.

**4.1)** అల్లాహ్‌కు భాగస్వాములు కల్పించువారు ముస్లింలు కాజాలరు.

﴿إِنَّ اللّهَ لاَ يَغْفِرُ أَن يُشْرَكَ بِهِ وَيَغْفِرُ مَا دُونَ ذَلِكَ لِمَن يَشَاء وَمَن يُشْرِكْ بِاللّهِ فَقَدْ ضَلَّ ضَلاَلاً بَعِيدًا﴾ النساء:١١٦

**అన్నిసా 4:116** :- "అల్లాహ్‌కు సాటి (భాగస్వామ్యం) కల్పించు వారిని అల్లాహ్ అస్సలు క్షమించడు. షిర్క్ తప్ప వేరే పాపములను అల్లాహ్ తన ఇష్టానుసారం క్షమిస్తాడు"

قال الله تعالى:﴿إِنَّهُ مَن يُشْرِكْ بِاللّهِ فَقَدْ حَرَّمَ اللّهُ عَلَيهِ الْجَنَّةَ وَمَأْوَاهُ النَّارُ وَمَا لِلظَّالِمِينَ مِنْ أَنصَارٍ﴾ المـائدة:٧٢

**అల్ మాయిద 5:72**:- "నిశ్చయంగా అల్లాహ్‌కు భాగస్వాముల్ని కల్పించువారికి అల్లాహ్ స్వర్గాన్ని నిషేధించెను మరియు అతని నివాసము నరకమే, పాపాత్ములకు సహాయం చేయువారు ఎవ్వరూ లేరు". అంటే అల్లాహ్‌కు భాగస్వాములు కల్పించువారు అవిశ్వాసులు. చనిపోయిన వారిని వేడుకొనుట, సమాధులకు మొక్కుట, అల్లాహ్ పేరుమీద కాకుండా వేరేవాని పేరుమీద బలి ఇచ్చుట..మొదలైనవన్నీ షిర్క్‌లోని విధానములు.

**4.2)** తమకి మరియు అల్లాహ్‌కి మధ్య ఎవరినైనా మధ్యవర్తి (సిఫార్సు చేసేవాడు)గా చేసి వేడుకొనుట, మరియు వారిని నమ్ముట వారి సిఫారసుపై నమ్మకం ఉంచుట అవిశ్వాసమే అవుతుందని ఇస్లామీయ పండితులందరి అభిప్రాయం.

**4.3)** ఎవరైనా, అవిశ్వాసిని, లేదా బహుదైవారాధకుడిని, అవిశ్వాసి అని నమ్మనివారు మరియు వారి యొక్క అవిశ్వాసములో అనుమానం ఉన్నా లేదా వారి యొక్క ధర్మం కూడా నిజమే అని నమ్మినా సరే, వారు కూడా అవిశ్వాసులుగా భావించబడతారు.

**4.4)** ఎవరైనా వేరే విధానాన్ని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహుఅలైహి వసల్లమ్ తెచ్చిన నిబంధనల (షరిఅహ్) కంటే ఉత్తమమైన విధానమని అనుకుంటే వారు అవిశ్వాసులు. వేరే వారి మాటకు ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లమ్ మాటపై ప్రాముఖ్యత ఇచ్చువారు అవిశ్వాసులు.

**4.5)** ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ యొక్క షరిఅహ్ (నియమనిబంధనల) ను హృదయపూర్వకంగా స్వీకరించకపోవుట అవిశ్వాసము. అతను దానిపై అమలు చేస్తున్నా మనస్సు దానికి వ్యతిరేకంగా నిర్ణయించిన ఎడల అతను అవిశ్వాసి అగును.

قال الله تعالى:﴿ذَلِكَ بِأَنَّهُمْ كَرِهُوا مَا أَنزَلَ اللَّهُ فَأَحْبَطَ أَعْمَالَهُمْ﴾ [محمد:٩].
**ముహమ్మద్ 47:9**:- "ఎందుకంటే వారు అల్లాహ్ అవతరించిన షరియత్‌ను అంగీకరించలేదు. అందుచే అల్లాహ్ వారి కార్యములను వ్యర్థము చేసెను."

**4.6)** అల్లాహ్ గురించి గాని ప్రవక్త గురించి గాని లేదా షరిఅహ్ ను ఎగతాళి చేసినవారు అవిశ్వాసులు.

قال الله تعالى: ﴿وَلَئِن سَأَلْتَهُمْ لَيَقُولُنَّ إِنَّمَا كُنَّا نَخُوضُ وَنَلْعَبُ قُلْ أَبِاللّهِ وَآيَاتِهِ وَرَسُولِهِ كُنتُمْ تَسْتَهْزِؤُونَ * لاَ تَعْتَذِرُواْ قَدْ كَفَرْتُم بَعْدَ إِيمَانِكُمْ إِن نَّعْفُ عَن طَآئِفَةٍ مِّنكُمْ نُعَذِّبْ طَآئِفَةً بِأَنَّهُمْ كَانُواْ مُجْرِمِينَ﴾ التوبة:٦٥-٦٦
**అత్తౌబా 9:65–66**:- "ప్రకటించండి! ఏమిటీ, అల్లాహ్ మరియు ఆయన నిదర్శనాలను ఎగతాళి చేయటానికా? మరియు ఆ ప్రవక్తతో ఎగతాళియా? ఇక సాకులు చెప్పకండి. మీరు విశ్వసించిన తర్వాత అవిశ్వాసానికి పాల్పడ్డారు"

**4.7)** జాదు (చేతబడి) చేయుట మరియు చేయించుట కూడా అవిశ్వాసుల పని.

قال الله تعالى:﴿وَمَا كَفَرَ سُلَيْمَانُ وَلَكِنَّ الشَّيْاطِينَ كَفَرُواْ يُعَلِّمُونَ النَّاسَ السِّحْرَ وَمَا أُنزِلَ عَلَى الْمَلَكَيْنِ بِبَابِلَ هَارُوتَ وَمَارُوتَ وَمَا يُعَلِّمَانِ مِنْ أَحَدٍ حَتَّى يَقُولاَ إِنَّمَا نَحْنُ فِتْنَةٌ فَلاَ تَكْفُرْ﴾ [البقرة:١٠٢]
**అల్ బఖర 2:102** :- "వారిద్దరూ అప్పుడు వరకూ ఎవ్వరికీ జాదు నేర్పించేవారు కాదు. ఇలా అనే వరకూ మేము ఒక పరీక్ష నీవు అవిశ్వాసానికి పాల్పడకు"

**4.8)** విశ్వాసులకు వ్యతిరేకంగా అవిశ్వాసులకు సహాయం చేసేవారు.

قال الله تعالى:﴿يَا أَيُّهَا الَّذِينَ آمَنُواْ لاَ تَتَّخِذُواْ الْيَهُودَ وَالنَّصَارَى أَوْلِيَاء بَعْضُهُمْ أَوْلِيَاء بَعْضٍ وَمَن يَتَوَلَّهُم مِّنكُمْ فَإِنَّهُ مِنْهُمْ إِنَّ اللّهَ لاَ يَهْدِي الْقَوْمَ الظَّالِمِينَ﴾ [المائدة:٥١]
**అల్ మాయిద 5:51**:- "మీలో ఎవరైనా వారితో (అవిశ్వాసులతో) స్నేహం చేసిన యెడల నిశ్చయంగా వారు వారిలో వారే. నిశ్చయంగా అల్లాహ్ దుర్మార్గులకు ఎప్పటికీ ఋజుమార్గం చూపడు."

**4.9)** ఇస్లామీయ షరిఅహ్‌లో కొన్నింటిని విడిచిపెట్టే సదుపాయం కొందరికుందని భావించువారు అవిశ్వాసులు.

قال الله تعالى:﴿وَمَن يَبْتَغِ غَيْرَ الإِسْلاَمِ دِينًا فَلَن يُقْبَلَ مِنْهُ وَهُوَ فِي الآخِرَةِ مِنَ الْخَاسِرِينَ﴾ [آل عمران:٨٥]
**ఆలె ఇమ్రాన్ 3:85** :- "ఎవరైనా విధేయతా ధర్మం (ఇస్లాం) కాకుండా వేరే విధానాన్ని అనుసరించిన ఎడల, వారి విధానం స్వీకరించబడదు. ప్రళయదినం రోజున అతడు నష్టపోయేవారిలోని వాడగును."

**4.10)** అల్లాహ్ యొక్క దీన్ (ధర్మం)తో సంబంధం లేకుండా జీవించువారు, ఇస్లాం గురించి నేర్చుకోనివారు, ఆచరించనివారు అవిశ్వాసులు.

قال الله تعالى:﴿وَمَنْ أَظْلَمُ مِـمَّن ذُكِّرَ بِآيَاتِ رَبِّهِ ثُمَّ أَعْرَضَ عَنْهَا إِنَّا مِنَ الْـمُجْرِمِينَ مُنـتَقِمُونَ﴾ [السجدة:٢٢]

**అస్సజ్దా 32:22**:- "తన ప్రభువు వాక్యాల ద్వారా బోధించబడినపుడు, వాటి పట్ల విముఖుడయ్యే వానికంటే దుర్మార్గుడెవరు? అటువంటి అపరాధులతో మేము తప్పక ప్రతీకారం తీర్చుకుంటాము."

పైన తెలుపబడిన అవిశ్వాసకార్యముల నుండి మేము చాలా జాగ్రత్త వహించాలి. అల్లాహ్ యొక్క భయంకర శిక్షల నుండి భయపడుతూ, అల్లాహ్‌ను క్షమాపణ వేడుకుంటుండాలి మరియు అల్లాహ్ ఈ పాపాల నుండి మమ్మల్ని రక్షించమని, కాపాడమని వేడుకుంటుండాలి. యా అల్లాహ్! మమ్మల్ని అవిశ్వాసం నుంచి కాపాడు. ఆమీన్.

ఈ పాఠ్యాంశం లోని విషయాలను ఇంకా ఉన్నతంగా తీర్చిదిద్దటానికి సూచించదలచిన మీ అమూల్యమైన అభిప్రాయాలను దయచేసి. ..........................teluguwebmaster@gmail.com ....కు పంపండి.

తెలుగులో దివ్యఖుర్ఆన్ భావం యొక్క వివిధ అనువాదాల కోసం, ప్రసిద్ధ హదీథ్ గ్రంథాల కోసం, అనేక ప్రామాణిక ఇస్లామీయ గ్రంథాల కోసం, చారిత్రక పుస్తకాల కోసం, వ్యాసాల కోసం, ఆడియో/వీడియో బోధనల కోసం - www.islamhouse.com లోని తెలుగు విభాగాన్ని తప్పక సందర్శించండి. ఇక్కడ మీ అభిప్రాయాలను కూడా వ్యక్తం చేయవచ్చును, మీకు తెలియని విషయాల గురించి ప్రశ్నలు పంపవచ్చును. ఇంగ్లీషు లేదా ఉర్దు లేదా అరబీ భాష నుండి తెలుగులోనికి అనువాదం చేయటంలో సహాయసహకారాలందించి, పుణ్యం సంపాదించాలని భావిస్తున్నట్లయితే, పైన తెలిపిన ఈమెయిల్ ను సంప్రదించండి.